# ప్రభుత్వ డిగ్రీ కళాశాల

సదాశివపేట, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ.

## భావవీణ ప్రత్యేక సంచిక

Journal of Literary, Culture & Language Studies

Vol. 17 - Issue. 02 - Spl. Edition - February 2020 - ISSN No. : 2456-4702




# భారతీయ సాహిత్యం – చతుర్విధ పురుషార్థాలు



## అంతర్జాతీయ సదస్సు

తేది : 08-02-2020




ప్రత్యేక సంచిక – ప్రధాన సంపాదకురాలు :

డా॥ ఎస్. చేబిరమణి

శాఖాధిపతి, తెలుగు విభాగం,

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సదాశివపేట,

సంగారెడ్డి జిల్లా, తెలంగాణ.

| | | |
|---|---|---|
| 30. మహాభారత మహేతిహాసంలో చతుర్విధ పురుషార్థాలు | - టేకుమళ్ళ వెంకటప్పయ్య | 117 |
| 31. ఆంధ్ర మహాభాగవతం - చతుర్విధ పురుషార్థాలు | - పున్న ధనలక్ష్మి | 120 |
| 32. రామాయణ అయోధ్యకాండలోని ధర్మము | - డా॥. కపిల భారతి | 123 |
| 33. కథలో కుటుంబ వ్యవస్థ అర్థం - ప్రాధాన్యత | - కె. ఏసురత్నం | 126 |
| 34. కేనోపనిషత్తు - మోక్షమార్గము | - డా॥. ఆర్. వరలక్ష్మీ | 129 |
| 35. జానపద రామగాథలు - వ్యక్తి ధర్మం | - ఎ. మృణాళిని | 134 |
| 36. మోక్షపథసోపానం ధర్మం | - డా॥. ఒభిన్ని శ్రీహరి | 139 |
| 37. ఆచంట శారదాదేవి కథల్లో ధర్మార్థ కామ మోక్షాలు | - డా॥. సూర్యకాంతి | 143 |
| 38. 'కరుణ' చూపని 'ప్రసన్న' - 'ప్రసన్న'త చూపిన 'కరుణ' | - యుద్దనపూడి దీప్తి | 146 |
| 39. ఆంధ్ర మహాభారతం - గాంధారి 'ధర్మం' | - డా॥. యస్.పి. సంజీవరెడ్డి | 151 |
| 40. భగవద్గీత - ధర్మాధర్మ, కర్తవ్యబోధ | - డా॥. పి.వి. లక్ష్మణరావు | 154 |
| 41. మార్కండేయ పురాణంలో ధర్మార్థకామమోక్షాలు | - నాగరాజు | 159 |
| 42. పురాణాలు ధర్మార్థ కామమోక్షాలు | - డా॥. శంకర్ అనంత | 162 |
| 43. గుణనిధి కథలో మోక్షరీతి | - డా॥. చిలకా అనిత | 165 |
| 44. ప్రబంధయుగం మోక్షసాధనలో ఆముక్తమాల్యద | - చక్రహరి రమణ | 168 |
| 45. భారతం - కామం | - డా॥. నల్లపనేని విజయలక్ష్మి | 171 |
| 46. సాహిత్యం చెప్పిన సార్వకాలిక ధర్మాలు | - డా॥. వై. వి. సిహెచ్. లీలా పద్మజ | 174 |
| 47. భగవద్గీత - అధ్యయనం | - ఎల్కమూరి రాజు | 177 |
| 48. దాశరథి శతకం - మోక్షమార్గం | - జంగిటి వేణు | 180 |
| 49. చతుర్విద పురుషార్థాలు | - గౌరయ్య | 183 |
| 50. ఇతిహాసములు - ధర్మ స్వరూపము | - కె. మాధవి | 186 |
| 51. కవి'తా'ధర్మం | - డా॥. ఎన్. మృదుల | 191 |
| 52. అరణ్యపర్వం - ఆధ్యాత్మిక ధర్మం | - డా॥. పి.లలితవాణి | 194 |
| 53. భారతీయ జీవన విధానం - పురుషార్థాలు | - రాఘవేంద్ర రావు | 197 |
| 54. రామాయణం - ధర్మార్థ కామ మోక్షాలు | - యాదగిరి | 201 |
| 55. ఆదర్శ న్యాయం - 'ధర్మం' - పరిశీలన | - ఎలగొండ రాములు | 206 |
| 56. ప్రకాశం జిల్లా శతక సాహిత్యంలో పురుషార్థాలు | - వి. చంద్రశేఖరరెడ్డి | 208 |
| 57. రామాయణము - ధార్మికాంశాలు | - యం. వేణుగోపాల్ శర్మ | 211 |
| 58. మహాభారతము - ధార్మికత | - డా. హెచ్. వామనమూర్తి | 213 |
| 59. జానపద సాహిత్యం - చతుర్విద పురుషార్థాలు | - ఎన్. అరుంధతి | 215 |
| 60. రామాయణం - పరమార్థం | - ఎస్. చంద్రశేఖర శర్మ | 218 |
| 61. భారత భాగవతాలలో - ధర్మ స్వరూపం | - పి. అశోక్ | 220 |
| 62. తెలుగు నవల - చతుర్విధ పురుషార్థాలు | - డా. ఈతకోట ఈశ్వరరావు | 224 |

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

# కవి'తా'ధర్మం

– డా॥. ఎన్. మృదుల, సహాయ ఆచార్యులు, తెలుగు విభాగం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల - నర్సాపూర్, మెదక్.

మనిషి జీవితంపై ప్రభావితం చూపేది కుటుంబం, సమాజం, గురువు ఆపై కవి - అన్న విషయాన్ని అంగీకరిస్తే, ఆ కవి గురువును, ఆ గురువు సమాజాన్ని, ఆ సమాజం కుటుంబాన్ని ప్రభావితం చేస్తుందన్నది సత్యం. ఇక్కడ జగత్తుకే మార్గదర్శకత్వం వహించేవాడు కవి అన్న విషయం రూఢి అవుతుంది. ధర్మార్థకామమోక్షాలవైపు నడిపించే 'కవి'కి కూడా కవితాధర్మం ఒకటి ఉంటుందని మన ప్రాచీన ఆలంకారికుల నుండి నేటి విమర్శకుల వరకు మనకు బోధిస్తూనే ఉన్నారు.

"కవి మానవుడు. అతనికి మానవ సమాజం ప్రేరణనిస్తుంది. అతని కావ్యానికి అంగీకృతి చేకూర్చేది మానవ సమాజమే. కనుక ఈ విశాల పునాదిపై మనం సాహిత్యానికి మానుషత్వం గీటురాయని భావిస్తాము." (సదాశివరావు, పాములపర్తి. భారతీయ సాహిత్య పరిణామ పరిశీలన. 2017: 40) అనే వాక్యాల్లో - సమాజంలో మానవత్వం నెలకొల్పటమే కవి ధ్యేయంగా, కవితాధర్మంగా కనిపిస్తుంది. అది రసాత్మకమైన కావ్యంగానో, రీతి - వక్రోక్తి - ధ్వని - ఔచిత్యంతో కూడిన మహాకావ్యంగానో, సత్యం-శివం-సుందరమైన గద్యంగానో ప్రకటితమవ్వచ్చు.

"ఎవరిని సముద్ధరించవలెనని నీవు కావ్యము వ్రాయుదువో అది వారికర్థమగునట్లుండ వలయును. సామ్యవాద సాహిత్యము సాధారణ మానవుని సముద్ధరించుట లక్ష్యముగా కలది. అందువలన ఈ సాహిత్యము వారికర్థమగునట్లుండవలయును. సాధారణ మానవులనగా కార్మికులు. పనిచేసి బ్రతుకువారు. బ్రతుకు తెరువు పని చేయుటయే అయినవారు... ఎవరిని ప్రబోధించు ఉద్దేశముతో ఈ సాహిత్యము బయలుదేరినదో వారికిది యర్థమగుచున్నదా అని ప్రశ్న. ఇది ప్రశ్నయగుచో వారికర్థమగుట లేదా అన్న ప్రశ్నయు కలదు. కవిత్వము ప్రజల కొరకే గదా వ్రాయబడును. మరి కవిత్వము ప్రజలకర్థమగుచున్నదా? ఎవరి సంగతి మనమందులో వ్రాసినామో ఆ సంగతి వారికర్థమగుట అంత ముఖ్యము కాదు. ఆ సంగతి వారి నిత్యానుభవములోనున్నదేగదా. అది అనుభవము లేని ఇతరులకది అర్థము కావలయును. మధ్య తరగతి సమాజమునకర్థము కావలయును. వారి ద్వారా ఆ విషయము మరియు చిలవలు పలవలుగా వ్యాపించును. ఇందరి సహాయానుభూతియు వారికుండును. సమాజమును క్రొత్త చైతన్యముతో నింపుట కొరకే సామ్యవాద సాహిత్యము బయలుదేరినది" (రామకోటిశాస్త్రి, కేతవరపు. 2002: 43) అంతేకాదు -

"సాహిత్యమెప్పుడును కార్మిక కర్షక సైనిక జన సంబంధము కలిగి వారికి ప్రేరణము కలిగించునదిగా నుండవలయును. జనసామాన్యమునకు సన్నిహితమై వారియందు నిరక్షరాస్యతను పారద్రోలగలిగిన స్థితి గల సాహిత్యమే సాహిత్యము. జన సామాన్యము కందు బాటులో నుండుటకు కావలసినంత సాహిత్యము సృజింపబడవలెను. రచయితలు సాహిత్యమును ప్రజల అవసరాలకు అనుగుణముగా ఉత్పత్తి చేయవలయును" (రామకోటిశాస్త్రి, కేతవరపు. 2002: 46).

ఈ మాటలు సాహిత్య ధర్మాన్ని తెలియజేస్తున్నాయి. పరోక్షంగా కవి లేదా రచయిత యొక్క బాధ్యతను ప్రకటిస్తున్నాయి. 'సహితస్య భావమ్ సాహిత్యమ్' అనే మన పూర్వ ఆలంకారికుల మాటలో కూడా ఇదే అంతరార్థం.

"సృజన ఫలం అపూర్వంగా ఉండాలి. వాస్తవిక ప్రమాణాలకు భిన్నంగా ఉండకూడదు. ప్రణాళికా బద్ధమైన నిర్మితి ఉండాలి. సత్యమై శివమై సుందరమై భాసించాలి. ఆకాశాలను లోకాలను చేరువగా తీసుకొని రావడంతో మానవ జీవనంలో వినూత్న సందర్భాన్ని సృష్టించాలి" (నరసింహమూర్తి, యు.ఏ. 2002: 8)

ఒక రచయిత తన రచన ద్వారా ఏమి సాధించాలో ఈ మాటలు చెబుతున్నాయి. అంతేకాదు రచనలోని క్రమశిక్షణను ఆ రచన తీసుకొని వచ్చే మార్పును పై వాక్యాలు తెలియజేస్తున్నాయి.

నన్నయాదులు భారత రామాయణాలు రాసినా, ఇతర పురాణాలు రాసినా, ఆధునిక కవులు, కవితలు రాసినా, ప్రజలను ధర్మబద్ధుల్ని చేసి వాస్తవ జగత్తులోకి తీసుకొని రావడానికేనని గుర్తించాలి. కవులు ప్రధానంగా మూడు రకాలు. వారు శాస్త్రకవి, కావ్యకవి, ఉభయకవి. వీరిలో ఉత్తరోత్తరులు బలీయులు అని కొందరి భావన. ఎవరికి వారే శ్రేష్టులని మరికొందరి భావన. కానీ కవులెవరైనా క్రాంతదర్శులే.

'రాత్రి నా చెయ్యి నదిగా మారుతుంది. కాగితాల డెల్టాల్లోకి పారుతుంది' అంటారు గుంటూరు శేషేంద్ర శర్మ. ఇక్కడితో కవి బాధ్యత తీరిపోదని, కవిత్వపు నదులు కాగితాల డెల్టాల్లోకి ఇంకిపోవడమే కాక సహృదయ క్షేత్రాల్లోకి ప్రవహిస్తూ ఎప్పటికప్పుడు సరికొత్త సామాజిక సందర్భానికి తగినట్లుగా ఒదిగిపోవాలని మనం గుర్తించాలి. అందుకే ఆనాటి ప్రబంధాలు ఈ కాలపు దృష్టితో చూడటం మొదలయ్యింది.

**"దృష్టంకించి దదృష్ట మన్యదపరం వాచాలవార్తార్పితమ్**
**భూయస్తుణ్ణ పూరాణతః పరిణతం కించిచ్ఛ శాస్త్ర శ్రుతమ్**
**సూక్త్యావస్తు యదత్ర చిత్ర రచనం తత్కావ్య మవ్యాహతం**
**రత్న స్యేవ నతస్య జన్మ జలథేర్నో రోహణాద్వాగిరేః**

చూసినది కొంత చూడనిది కొంత, నోటికొచ్చినదల్లా మాట్లాడే వారి వలన కొంత. తలాతోకాలేని కథలల్లే వాళ్ళ వలన కొంత. శాస్త్ర గ్రంథ పఠనం వలన కొంత - ఇలా కవిత్వంలో ఎన్నెన్నో విషయాలుంటాయి. లోకం నుండి ఇలా గ్రహించిన ఎన్నెన్నో విషయాలతో, మంచి మాటలతో తిరుగులేనిదిగా కవిత్వం రూపొందుతుంది. అంతే కాని అదేమీ ఇంద్రజాలికుని మంత్రదండం నుండి పుట్టుకుని వచ్చే అపూర్వ వస్తువు కాదు. సముద్రంలోనో, కొండలమీదో దాగి వున్న రత్నమేమీ కాదది. అది లోకమంతటా ఉన్నదే. ఆ దేవుని దస్తూరీని అర్థం చేసుకొని పవిత్రంగా పునశ్చరణ చేయగలశక్తి వరపుత్రులైన కొందరి మాటలకే లభిస్తుంది. బుద్ధిమంతులెందరో ఉంటారు. కాని బుద్ధిమంతులందరి వాక్కులూ కవిత్వంగా పర్యవసించవు. కాని కవుల వాక్కులు మాత్రం బుద్ధివలన రాణిస్తాయి" (నరసింహమూర్తి, యు.ఏ. 2002: 41) అంటే వాక్కుకు అంతటి శక్తి ఉందన్నమాట. నానృషిఃకురుతే కావ్యం- ఋషికాని వాడు కావ్యాన్ని రచించలేడు. గతాన్ని దృష్టిలో పెట్టుకొని వర్తమానాన్ని బేరీజు వేసుకుంటూ భవిష్యత్‌ను దర్శించగలిగిన కవి ఋషితుల్యుడు. సమాజహితము కోరే అటువంటి కవి, దైవసమానుడన్నది పై మాటలు ఋజువు చేస్తున్నాయి.

"సాహిత్య సృజనకు కారణంగా రచయితల యందున్నట్లు చెప్పబడే ప్రతిభ భావనాశక్తి కంటే వేరు కాదు - ప్రతిభ అన్నది లోకోత్తర విషయం కాదు. సమాజ జీవిత ప్రభావం వల్లనే సామాజికులు యధాయోగ్యంగా చైతన్యవంతులవుతున్నారు. చైతన్యవంతులు కావటమంటే జీవితం అంతఃకరణం మీద ప్రతిఫలించిన దాన్ని బట్టి అనుభవాత్మకంగా ఏర్పడే భావాలకు అనుకూలంగాగానీ ప్రతికూలంగా గానీ ప్రవర్తించటం. సమాజంలో వచ్చే పరిణామం వల్ల జీవితంలో ఎంత అపూర్వత వస్తున్నదో దాని ప్రతిఫలనం వల్ల అనుభవాత్మకమైన భావరూపంలోనూ అంత అపూర్వత ఏర్పడుతుంది. రచయితలెప్పుడూ జీవితంలో అపూర్వతను కోరుతూ వుంటారు. వుంటారంటే పరిణామాలకు సుముఖంగా వుంటారు. సమాజాన్ని అందుకు సిద్ధంగా వుండాలని ప్రబోధిస్తారు." (రామకోటి శాస్త్రి, కేతవరపు. 2002: 41)

శ్రీశ్రీ - ఆకాశపు దారులంట హడావిడిగా వెళ్ళిపోయే కవితా జగన్నాథ రథచక్రాలను భూమార్గం పట్టిస్తానని, భూకంపం పుట్టిస్తానని, చెప్పినా -

కష్టజీవికి ఇరువైపులా నిలబడే వాడే కవి అన్నా - ప్రపంచమొక పద్మవ్యూహం - కవిత్వమొక తీరని దాహం అన్నా- ఇదే సారాంశం.

**ఉపయుక్త గ్రంథసూచి :**


1. నరసింహమూర్తి, యు.ఏ. కవిత్వదర్శనము. 2002. సాయిశ్రీ ఆఫ్‌సెట్. గుంటూరు.
2. రామకోటిశాస్త్రి, కేతవరపు. భాషాసాహిత్యాలు సామాజిక భావనలు. 2002. జిజ్ఞాస ప్రచురణ. వరంగల్లు.
3. శ్రీనివాసరావు, శ్రీరంగం. మహాప్రస్థానం. 1970. విశాలాంధ్ర. విజయవాడ.
4. సదాశివరావు, పాములపర్తి. ప్ర.ము. 1958. పు.ము. 2017. తెలంగాణ ప్రచురణలు. హైదరాబాదు.
5. సూర్యనారాయణశాస్త్రి, సన్నిధానం. కావ్యాలంకార సంగ్రహం.


❖ ❖ ❖


## గమనిక

**UGC CARE Journal (Arts & Humanities S.No. 35), ISSN No. (2456-4702), UGC Approval (No. 42500). Refereed Joural** అయిన భావవీణ సాహిత్య మాసపత్రికలో వ్యాసాల ప్రచురణకై పరిశోధక విద్యార్థులు, ఆచార్యులు, అధ్యాపకులు, సాహితీ మిత్రుల నుండి సద్విమర్శతో కూడిన వ్యాసాలను ఆహ్వానిస్తున్నాం. వ్యాసాలు ప్రతి నెల 25వ తారీఖులోపు పంపవలెను. సంచిక ప్రతి నెల 1వ తారీఖున విడుదల చేయబడుతుంది. మిగతా వివరాలకు **7989781963** లేదా వాట్స్‌ఆప్ నెంబర్ **7386529274** సంప్రదించగలరు.

**UGC CARE** – నాణ్యత ప్రమాణాలకు పెద్దపీట వేస్తూ తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా భావవీణ సాహితీ మాసపత్రికకు పంపించే వ్యాసకర్తలు తప్పనిసరిగా క్రింది నిబంధనలు పాటించాలి. లేనిచో వ్యాసం ముద్రణకు స్వీకరించబడదని గ్రహించగలరు.

### నిబంధనలు :

1. అను – 7, పేజిమేకర్‌లో ప్రియాంక ఫాంట్‌లో పంపాలి.
2. 4 లేదా 5 పేజీలలోపే వ్యాసం ఉండాలి.
3. మీ వ్యాసాన్ని పంపే ముందు ఒకటికి రెండుసార్లు తప్పులు సరిచూచుకొని పంపవలెను.
4. పరిశోధన వ్యాసంలో ఈ క్రింది అంశాలు విధిగా పాటించాలి. లేకపోతే వ్యాసం తిరస్కరించబడుతుంది.
   ఎ) సంక్షిప్త పరిచయం (Abstract) బి) ముఖ్యాంశాలు (Key words)
   సి) ముగింపు (Conclusion) డి) పాదసూచికలు
   ఇ) ఆధార గ్రంథాలు (Reference Books)
5. వ్యాస ప్రచురణ విషయంలో సంపాదక వర్గానిదే తుది నిర్ణయమని గ్రహించగలరు.

తమ పరిశోధన పత్రంలో ఈ అంశాలన్నీ ఉన్నవో లేవో పరిశీలించుకొని వ్యాసాన్ని పంపగలరని మనవి. భావవీణ సాహిత్య మాసపత్రిక పాత సంచికల కొరకు ***http://telugujournalbhavaveena.blogspot.com*** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**భావవీణ** సంపాదకవర్గం.